

# మంచీ-చెడూ

'కవిత'

"బాబూ!....ముసిల్దాన్ని... కళ్లుసరిగ్గా కనపడవు. సింహాద్రి కోటిక్కాట్టు తెచ్చిపెట్టవూ పిటాపురానికి?

కంఠంలో వణుకు. ప్రాధేయత... దైన్యం.... నీరసం. నన్నేమో అనుకుని వెనక్కి తిరిగి చూశాను నన్ను కాదు.

"అదెంత పని? చిటికెలో తెస్తాను. డబ్బులివ్వు. ఇక్కడే నిలుచో. క్షణంలో పట్టుకొస్తాను." అభయమిస్తున్నట్లు అన్నాడతను.

నే నతనివేపు చూశాను

గళ్ళ లుంగీ ... తుమ్మమొద్దులాంటి నల్లని బలిష్ఠమయిన శరీరం.. మెడలో తాయెత్తు ... దుబ్బు జుత్తు .... రంగు బనియన్.... కంఠం కూడా కర్కశం గానే ఉంది రౌడీలా ...విలన్‌లా... పిక్ పాకెట్‌లా కనిపిస్తున్నాడతను.


అవ్వ - వణుకుతున్న చేతితో పట్టుకున్న గుడ్డసంచీని కింద పెట్టింది. దానిలోంచి మాసిపోయిన.. చిరిగిపోయిన గుడ్డల మడతలు ఒక్కొక్కటీ తీసి పక్కన పేరుస్తూంది. చివరికొక మడతను విప్పింది. వణుకుతున్న వేళ్లతో... భయంగా.... ఆత్రంగా... ఓ నిముషానికి ఆమె వెదుకుతున్నది వేళ్లకి దొరికినట్లుంది.

"ఇది- యిరవై రూపాయల నోటేనా బాబూ?" కళ్లకడ్డంగా ఎత్తి పట్టుకుని చూస్తూ- చూపిస్తూ- అడిగిందామె.

"ఔనవ్వా."

ఆ నోటు ఆమెలాగే నలిగిపోయి ఉంది మడతలుపడి ఉంది. మాసిపోయి ఉంది. ఏ క్షణంలో అయినా చిరిగి శిథిలమయ్యేలా ఉంది. కళ్లల్లో ప్రాణాలు నిలుపుకున్న ఆ అవ్వ-బహుమతి కోసం- వృద్ధాప్యం అనే శీర్షిక కనువుగా ఉండేటట్లు మంచి చిత్రకారుడు సమర్థవంతంగా గీసిన ఒంటిగీత బొమ్మలా ఉంది.

అతను ఆ నోటుని అవ్వచేతుల్లోంచి గెద్దలా తన్నుకుపోయాడు. క్షణంలో



ఊరంత పందిరి వేశారు. పక్క ఊళ్ళనుంచీ కూడా వచ్చారు జనం.

ఆ మధ్యనే కలెక్టరుగా మారి ఊరిన, ఊరిపెద్ద [illegible]యన లేచి, నాలుగు పరిచయ వాక్యాలు చెప్పి '[illegible]న చంద్రారావుగారిని కన్నందుకు ఈ ఊరు గర్వపడుతోంది' అన్నాడు ఆవేశంగా చంద్రారావుగారి ప్రోత్సాహంలో, చైతన్యవంతమైన ఆయన దర్శకత్వం లోనే తాను వరికి అసలు గుడి కట్టాలని తలంపు కలిగిందనీ. వారి సారధ్యంలోనే త్వరలో ఊళ్ళో; రోడ్లూ బ్రిడ్జీ, ఇవన్నీ సమకూర్చుకోవాలనీ మనవి చేశాడు.

దానికి [illegible]ంకొంచెం చిలవలుపలవలు

చేర్చి, చంద్రారావుగారు దేముడి కంటే ఎక్కువనీ, మరికొన్ని మంచి లక్షణా లుంటే దేముడు కూడా చంద్రారావు గారంత గొప్పవాడవుతాడనీ కవిత్వం చదివాడో పంచరత్నాల కవి.

వింటున్న చంద్రారావు పళ్ళు గిట్ట కరిచి పట్టుకున్నాడు. కోపంతో అతని పెదవులు వణుకుతున్నాయి.

ఒకసారి జనాన్నంతా కలయజూశాడు. అదిగో! ఆ పెద్దాయన! ఒకానొకప్పుడు తన పంది ఆయన పొలంలోబడి నాలుగు మొక్కలు పెకిలించేస్తే, తనని చెట్టుకి కట్టేసి పందిని బాదినట్లు బాదినవాడు!

ఇదిగో! ఈ పెద్దమనిషి! వాళ్ళ దున్న పోతు వేసిన పేడను తన పెళ్ళాం ఆశపడి ఎత్తుకొస్తుంటే, ఆమెని ఆపి, దున్నపోతులా రంకెలు వేసి, ఆ పేడని ఆమె మొహానికి పులిమి తోలేసిన దౌర్భాగ్యుడు! ఇదిగో అక్కడ ఆ అయ్యగారు! ఇదిగో ఇక్కడ ఈ యమ్మగారు! వీళ్ళందరూ తనని ఎలా చూశారో వీళ్ళకే గుర్తులేదా? అదంతా మర్చిపోయి, ఇవాళ తనకి బ్రహ్మరథం పట్టడానికి సిగ్గులేదా?

చూపులు ఇంకా వెనక్కిపోయాయి. షాక్ తగిలినట్లు ఉలిక్కిపడ్డాడు చంద్రారావు- వెనకగా, అందరికంటే వెనకగా వెంకటేశ్వర్లు, ఇంకా పెనిగ్గా కళ్ళలో ప్రాణాలు పెట్టుకుని ఉన్నట్లున్న ఆయన భార్య, దొక్కలెండి ఉన్న ఆయన పిల్లలూ!

ఆవేశం అణుచుకోవడం కష్టమై పోయింది చంద్రారావుకి.

"పెద్దలందరూ నన్ను చంద్రారావని మన్నిస్తున్నారు. నేను చంద్రిగాడిగా ఈ ఊళ్ళో బతికిన సంగతి చాలా మందికి తెలుసు. బతుకుతూ చచ్చిన సంగతి మాత్రం మీకు తెలియదు గానీ నాకు తెలుసు. మనిషిగా పుట్టి, పంది కంటే హీనంగా చూడబడ్డవాడు ఈ చంద్రిగాడు.

నాకింకా బాగా గుర్తుంది.

ఈ గుడి కట్టడానికి శ్రీకారం చుట్టి నప్పుడు రాళ్ళెత్తిన నేను, ప్రాకారం పూర్తికాగానే ఇక గుళ్ళోకి రాకూడదనీ, నేను అడుగు పెడితే గుడి మైలపడి పోతుందనీ అన్న పెద్దలే ఇవాళ నా అడుగుకి మడుగులొత్తడం చిత్రంగా ఉంది. గుళ్ళోకి రాకూడదనివాడే ఇవాళ విగ్రహ ప్రతిష్ఠాపనలో ముఖ్యవ్యక్తి అయినాడంటే నవ్వూ వస్తోంది, ఏడుపూ వస్తోంది.

నేను అంటరానివాణ్ణని అన్న పెద్దలే ఇవాళ నాకోసం వంటలు చేయించి, నా పంక్తిభోజనం కోసం తంటాలు పడటం గుర్తుంచుకోను.

అసలు ఈ గుడి కట్టించడం కోసం భూములమ్మింది వెంకటేశ్వర్లు గారనీ, నేను జంతువుకన్నా హీనంగా బతికిన రోజుల్లో నన్ను మనిషిగా చూసింది

మాయమైపోయాడు. ఓ నిముషం వరకూ నాకు నోట మాట రాలేదు.

"అవ్వా!" జాలిగా పిలిచాను.

"ఏంబాబూ!... టిక్కెట్టు తెచ్చేశావా! అప్పుడే... ?" ఆమె గొంతులో ఎంత ఆనందం! ఎంత రిలీఫ్! బాధగా అన్నాను. "నేను అతన్ని కానవ్వా. అవ్వా! అతనెవరో నీకు తెలుసా? మీవాడేనా?"

"అతను నాకు తెలీదు నాయనా..."

"అయ్యో! ఎంత పొరపాటు చేశావవ్వా! ముక్కూ మొహమూ తెలియని వాడికి అంత డబ్బు యిచ్చేవా.... ఏమిటి నీ నమ్మకం?"

అవ్వ కళ్ళల్లో నీరు చిమ్మింది. ఆ గాజు కళ్ళల్లో నిస్సహాయతతో కూడిన భయం. "నమ్మక చేయగలిగిం దేముంది? నేను టిక్కెట్టు కొనుక్కోలేను...." దీనంగా అందామె

"మీ వాళ్లెవరయినావొచ్చి నిన్ను రైలెక్కిస్తే బాగుండేదవ్వా...."

"అల్లుడికి శలవు దొరకలేదయ్యా. అమ్మాయిని చూసిపోదామని బీమిలీ వొచ్చాను వారం కిందట. ఇంతలో కోడలుకి బాగులేదనీ వెంటనే వొచ్చేమనీ అబ్బాయి కార్డురాశాడు. అదాటున బయలుదేరాను. బీమిలీలో బస్సెక్కించారు అమ్మాయీ అల్లుడూ. అతగాడికి శలవివ్వలేదు. అవతల కోడలెలా ఉందో? అదాటున బయలుదేరిపోయాను. శలవు దొరికితే అల్లుడొచ్చి రైలెక్కించేవాడే. ఐనా-బాబూ .... ఇందరు మనుషులుండగా యీ ముసిలిదాని కెందుకు భయం? ఒక్కరేనా మంచివారుండరా? ఈ ముసిలి ముండని ఆ మాత్రం టిక్కెట్టుకొని రైల్లో కూర్చోబెట్టరా?" తెచ్చుకున్న ధైర్యం...చిరునవ్వు..ప్రపంచంమీద... మనుషుల మంచితనంమీద అపరిమితమయిన విశ్వాసం! ఒక్క క్షణంలో – నా హృదయంలో ఎంతో కదలిక.

డబ్బు ఎగరేసుకుపోయిన అతను నిశ్చయంగా దుర్మార్గుడిలాగే ఉన్నాడు. ఇటువంటి అవకాశాలకోసమే రాబందులా ఎదురుచూసే వాడిలా ఉన్నాడు. ఈ డబ్బు పట్టుకుపోయి అతను తాగేస్తాడు. జూదం ఆడేస్తాడు. పైసాకూడా మిగలదు కొంచెంసేపటిలో. అతను అవ్వముఖం అయినా చూడడు. అసలతనికి అవ్వ గుర్తే ఉండదు. మరచిపోతాడు.

అవ్వ ?

నిముషాలు.... గంటలు గడుస్తున్నా ప్లాట్‌ఫారంమీద – ఎన్నటికీ తిరిగిరాని అతనికోసం కళ్లల్లో వత్తులు వేసుకుని... అతను తీసుకురాని టిక్కెట్టుకోసం ఆత్రంగా నిరీక్షిస్తూనే ఉంటుంది – నీరసంగా.

రైళ్లు వొస్తూంటాయి ... వెళ్లిపోతూంటాయి.

కాలం గడిచిపోతూంటుంది .... భారంగా .... నిష్ఫలంగా.

మనుషులు వొస్తారు. . వెళ్లిపోతారు.

అతను మాత్రం రాడు. టిక్కెట్టు మాత్రం లేదు.

అవ్వదగ్గర ఆ యిరవయ్యో తప్ప యింక డబ్బుల్లేవు కనుక .... ఆకలికి మాడిపోతుంది. వ యో భా ర ం .... వృద్ధాప్యం.... నీరసం.... శోషొచ్చి పడి పోతుంది. అభిమానం అడ్డువొస్తుంది తన అపదనీ అసహాయస్థితినీ చెప్పుకుని చేయి చాచేందుకు. అతనికోసం .... ఎవరో తెలీని అతనికోసం .... అతను పట్టుకు రాని టిక్కెట్టుకోసం....చిల్లరకోసం.... మనుషులమీద నమ్మకం చంపుకోలేక.... అలాగే....అలాగే....ఆశగా.... ఎదురు చూస్తూంటుంది.

ఆకలి... దాహం .... నీరసం .... నిస్త్రాణ.. అన్నీ వొస్తాయి. టిక్కెట్టు తప్ప.

అటు చూశాను సింహాద్రి క్యూ చాలా పెద్దదిగా ఉంది క్యూలో అతను కని పించడంలేదు చటుక్కునవోరుజారాను. "అవ్వా! ఒకవేళ అతను టికెట్ పట్టుకు రాకపోతే?"

"ఇక్కడ .... యిలా చావాలంతే. ఇంక నా దగ్గర కొన్నబ్బులు కూడా లేవు. ఐనా ఎందుకు పట్టుకురాడు?"

పట్టుకు రాకపోతే.... ఆకలికి అలమ టిస్తూ....దాహంతో ఎండిపోతూ... నిరా శతో నీరసించిపోయి .... నిస్త్రాణగా.... ఆమె కన్నుమూసేస్తూ... అతన్నీ ప్రపం చాన్నీ మానవజాతిని శపిస్తుంది ...."

ఎదవప్రపంచం...ఎదవమనుషులు... అంతా మోసం.... కన్నతల్లి కళ్లల్లోనే కారం కొట్టే కల్లమనుషులు.." కడుపుమంట .. గుండెమంట.... అన్నీ దహిస్తూంటే – కసిగా శపించి ... నేలకూలిపోతుంది. అవ్వ – ఆశ రాలిపోతుంది.

ఉలిక్కిపడ్డా నొక్కసారి. వొద్దొద్దు. అలా జరక్కూడదు. అవ్వ అలా దిక్కు లేక. చనిపోకూడదు. ఈ ప్రపంచాన్ని... మనుషులని....శపించకూడదు.

"మద్రాసునుండి హౌరావెళ్లురైలు.."

నేను వొచ్చిన రైలు బయలుదేరు తుంది. నేను అవ్వకి టికెట్కొనితేలేను. ఆమెను రైలెక్కించలేను.

పరుగునవెళ్లి కదులుతున్న నా రైలు లోకి గెంతాను,

అవ్వ...

అక్కడే.... అలాగే....


ఎదురుచూస్తూ ఆశగా....

నా హృదయం విచారమయింది. నన్ను నేనే నిగ్రహించుకోలేకపోతు న్నాను. గుండె బరువెక్కి ....హృదయం ఆర్ద్రమై... కళ్లు కన్నీళ్లు వర్షించేటట్లు న్నాయి. ఆ కన్నీటిని నిరోధించేందుకు - సీటుని చేరబడి - గట్టిగా కళ్లు మూసు కున్నాను

మళ్లీ నా అంతరంగంలో ఆలోచనల కదలికలు. ఊహా దృశ్యాలు.

"అవ్వా!"

"ఎవరు బాబూ?"



"నేనే అవ్వా! టిక్కెట్టు తెచ్చాను. మిగిలిన డబ్బు యిదుగో. పద..రైలెక్కిస్తాను." చేయి ఆసరా యిచ్చాడు. ఆమెను మెల్లగా నడిపించి - భద్రంగా రైలులో కూర్చోబెట్టాడు.

"నే వొస్తానవ్వా...."

"మంచిదిబాబూ!.." ఆమె కళ్లనిండా ఆనందబాష్పాలు.... వాటినిండా కృతజ్ఞత....ప్రేమ.... అభిమానం .... వాత్సల్యం .... "దేముళ్లా రక్షించావు బాబూ....నువ్వు లేకపోతే ఏమయిపోయేదాన్నో....వెయ్యేళ్ళు చల్లగా బ్రతుకు. మా మంచినాయనవి - నీలాటివాళ్ళు భూమ్మీదున్నంతకాలమూ మంచి బ్రతికే ఉంటుంది. కలకాలం చల్లగా జీవించు నాయనా...." బోసినోటితో- నిండు దీవెనలు. "అమ్మకడుపు చల్లగా....బిడ్డాపాపలతో.... వెయ్యేళ్లు వర్ధిల్లు...." ఎంత బావుంది అవ్వ అలా దీవిస్తూంటే!

వెన్నెట్లో స్నానం చేస్తున్నట్లు;

అమృతం ఆస్వాదిస్తున్నట్లు;

పసివాడినై అమ్మ వొడిలో ఆడుకుంటున్నట్లు.... ఎంత హాయిగా ఉంది ... అవ్వ ఆశీర్వదిస్తూంటే!

నా మనసు తేలికయింది.

నా హృదయానికి హాయిగా ఉంది. ఔను.

ఎప్పుడూ- మంచే బాగుంటుంది.

చెడు- ఎప్పుడూ ఏమీ బాగుండదు.

అందుకే-

ఊహయినా, కథయినా, కల్పనయినా-

కీడుకి మంచిచేసేటట్లే ఉండాలి-

మంచికి కీడు చేసేటట్లుండకూడదు.

ఎంత మంచి నిజం!

——